# మాతావ్య




సిద్దెంకి యాదగిరి

# అయ్యో కరెంటు

పెరిగిన ధర పేలిన తూట
కాలుతున్న మంటలు జాలువారుతున్న నెత్తుటికాల్వ
నింగికెగసిన జనం ఘోష

ఇన్నాళ్లు కరెంటు ముట్టుకుంటె జనం సచ్చేది
ముట్టకున్న చార్జీలను నిలదీస్తేచాలు
పొలిటికల్ పవర్‌తో ధరపెరిగిన కరెంటు
జనం చావుకు అరెస్టు వారెంట్ జారీచేస్తుంది

గొంతెత్తి నినదించిన యువకులపై
రక్షణ ఆన ముంచెత్తిన రాళ్లవాన
మరణంతో పోరాడుతూ ఒక పాణం
చార్జీ.... తగ్గించాలి చార్జీ... తగ్గించాలి
అన్న గావుకేక సావుకేకగా మారింది

ఆత్మీయుల కన్నీటి వర్షం
బల్లితెరపై చూస్తే గుండె తరుక్కుపోతూ
కండపోత వర్షం కండ్లలనుంచి కురుస్తుంది
అయ్యో కరెంట్ దయలేదే

స్వచ్ఛమైనదానవే కరెంటు
స్వార్థపరులు చేతుల్లో చిక్కి
నీనీతి నీటమునిగింది గదే

నినదించే జనప్రళయం
పిడికిలెతితే ఉడుకురక్తం ఉప్పెనైతది
కరెంటా!

# మాతొవ్వ మేం నడుస్తం

మతిల కటీల్లం యిప్పరాకుండ తిప్పలపెడితే
కిర్రుచెప్పులు తయారుచేసే మాబతుకు చెప్పరాకుంటైంది
ముడిసినమని మురిసెనమో లేదో ముడుసుల మీద తంతే
నోరుమూసుకొని దగ్గరికి ముడుసుకున్నం
ఎవలకుచెప్పినా ఫలమేం లేదని మాదే తప్పనుకున్నం

ఎతలు ఎల్లిపారుతూ మనసు కుత కుత ఉడికితే
ఎగిలివారంగా మోటగొట్టిన ఏతంబొక్కెన పాట ఏంచెప్పుతది
జాలువారిన సెమట సుక్కల పంట
కడుపుల ఆకలి మంటలు లేపితే
పోరగండ్లకు గంజిపోసి కన్నీళ్లు మింగినం
మాయితనం జేస్తే మమ్ముల ముంచింద్రని
గాయికి ఎత్తుకొని కోపానికి రాక కొట్లాటకు పోలేదు
ఒర్రె పేగులకి బిర్రుగ ఉరిపెట్టి గోడకు ఒరిగి కూసుండి
సల్ల సెమటలు పుట్టంగా
మానెత్తురు పాలుతాపి బతికిచ్చుకున్నం

ఎగురుకుంటు దుఃఖాన్ని దిగమింగినం
వొంతుకు వరిగంజి తాగి
గజ్జెకట్టి గంతేసిన దెబ్బకు గొంతొస్తదా
జబ్బకు దప్పు చెతుల సిర్రన సిటికె
ఈలవేస్తూ కంటితో అందుకున్న రూపాయిలోటు
నోసటితో ఏరుకున్న ఆటానబిల్ల
ముట్టుడైన పుల్కాశితనమ్ముందు
పనికిరానిదైనందుకు యిషంపెట్టుకొని
యిమరస జేయలేదు

# కిర్రుచెప్పు

తంగేడు చెక్క లందగోళెంల మాగి
రోకలి మీద కత్తిగాట్లకు
నెత్తి కొరిగిచ్చుకున్న మురిగిన తోలు
ఎండకు ఎండి
అయ్యవ్వ నన్ను ముదుస్తరని మురిసిపోతది

పనితట్టతోని పని షురువైతే
అయ్యకు పనిరౌతు గురువైతది
గూటం దెబ్బల గుద్దులకు
తోలు ముద్దుగైతది

కత్తి మెత్తగ కోస్తే
తూటారే దారం అల్లితే
ఉంగుటం ముకువారు పొంగిపోతది

ఊరుతున్న శమట
చెప్పుకు ఆందెం అద్దుతే
అప్పుడు కిర్రుచెప్పులు కంటికి మజ్బూత్ అయితయి
దొరకాందానకు పటేలు తనానికి
పసందుగుంటయ్

చెప్పుల్ని చూచి చెంగలిస్తరు
అప్పుడు చేసినోని గురించి చెప్పుకోరు
ఎందుకంటె
ఊరికవతల మురికిగుంటల ఉండి
ముడిసినోడు ముడిసిన జాగల మురిగిపోతడు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Maa+Tovva**

* * *